విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 27, అక్టోబరు 2024

ప్రభుత్వ ఆస్తులు కాపాడుకొనేందుకు ఉద్యమిస్తాం

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: మున్సిపల్ స్థలాలు కాపాడే బాధ్యత ఎవరిది..? అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులదా.. అధికారులదా. ప్రభుత్వ ఆస్తులు కాపాడు కోవడానికి ఉద్యమిస్తా మని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడానికి ఉద్యమిస్తామని పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్, ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవా లంటూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక స్వామిరెడ్డి భవన్ లో సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని రాజకీయ, ప్రజా సంఘాలు పాల్గొన్నారు. ఎన్.రంగనాయుడు మాట్లా డుతూ నంద్యాల జిల్లా అయిన తరువాత చుట్టు పక్కల భూములకు విలువ పెరిగిందని, పట్టణంలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ, మున్సిపల్ స్థలాలను ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి అనుచరులతో ప్రభుత్వ స్థలాలను గుర్తించి కబ్జాలు చేయించి ఆస్తుల మీద వ్యాపారాలు చేస్తున్నారని, ప్రభుత్వ ఆస్తులను కబ్జాలు చేసిన వారు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నాయకుల అండ చూసుకుంటు న్నారని ఆరోపించారు. పట్టణంలోని ఎస్బిఐ కాలనీ, నూనెపల్లె, ఎన్జీవోస్ కాలనీ అనేక ప్రాంతాలలో ప్రభుత్వ ఆస్తులను ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. ఇల్లు లేని నిరు పేదలకు రెండు సెంట్ల ఇంటి స్థలాలు ఇవ్వడానికి నిరాకరించే పాల కులు వారి అనుచరులకు మాత్రం ఎకరాలకు ఎకరాలు కట్టబెట్టే ప్రయత్నం చూస్తుంటే పాలకులు ఎంతటి దుర్మార్గ చర్యలకు పాల్పడుతున్నారో అర్థమవుతుందన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ అధికారం శాశ్వతం కాదని అధికార పక్షం కానీ, ప్రతిపక్షం కానీ ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకోవడం దుర్మార్గమైన చర్య అని, మున్సిపల్ స్థలాలను కాపాడడంలో అధికారపక్షంగా తాము కూడా సిపిఐ పార్టీకి మద్దతిస్తామన్నారు. టిడిపి ఫ్లోర్ లీడర్ మాబువలి మాట్లాడుతూ నేను గత మూడు సంవత్సరముల నుండి మున్సిపల్ స్థలాలు అక్రమానికి గురైన వాటి గురించి పోరాడుతూనే ఉన్నానని, పట్టణంలో ఎన్జీవోస్ కాలనీ, గుడ్ షెఫర్డ్ స్కూల్, ఎస్బిఐ కాలనీ ప్రాంతాలలో ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను కబ్జాలు చేస్తున్న వారి మీద కేసులు నమోదు చేసి శిక్షలు పడే విధంగా చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తులను ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు ఆక్రమించుకుంటూ ఉంటే ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. ఏఐటీ యూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిసుంకయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న ఇంకా ప్రభుత్వ ఆస్తులను ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే వారు వారి అనుచరులు ఆక్రమించుకోవడం చూస్తుంటే పాలకులకు చిత్తశు ద్ధి లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. సోమన్న మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను ప్రజలను భాగస్వా ములుగా చేసుకొని కాపాడు కోవడం బాధ్యతగా చేయాల న్నారు. జమాతే ఇస్లాం హింద్ అధ్యక్షుడు అబ్దుల్ సమద్, నంద్యాల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రసాద్, సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మస్తాన్, సిపిఐ (ఎంఎల్) పట్టణ అధ్యక్షుడు చౌడప్ప, నంద్యాల ముస్లిం జేఏసీ గౌరవాధ్యక్షులు ఎస్ మహమ్మద్ అబులైస్, అఖిల భారత రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్, పిడిఎస్ యు రాంబాబు, సిపిఐ నాయకురాలు మున్ని, తదితరులు పాల్గొన్నారు.

105వ ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర బనగానపల్లె: ఈనెల 31న ఏఐటీయూసీ 105 ఆవిర్భావ దినోత్సవం ను ప్రతి మండలం శాఖ నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయిలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య పేర్కొన్నారు.స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో ఏఐటీయుసి అధ్యక్షుడు రవి అధ్యక్షతన సమావేశం జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ డి శివ బాల కృష్ణ హాజరయ్యారు. సుంకయ్య మాట్లాడుతూ ఏఐటియుసి ఆవిర్భావించి 104 సంవత్సరాల పూర్తయింది నాటి నుండి నేటి వరకు పోరాటాలలో తనకు సాటిలేని సంఘంగా ఏఐటియుసి ఉందని కార్మికులకు ఎక్కడ సమస్య ఉంటే అక్కడ ఎర్రజెండా ముందు ఉంటుందని అన్నారు. ఇప్పుడు వచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కోడ్లను ఉల్లంఘిస్తున్నాయని ఈ ప్రభుత్వాలు కార్మికులకు కాకుండా కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్నాయని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు .అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం పెంచాలని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కూడా వేతనాలు సవరణ చేయాలని లేనియెడల పోరాటంలో ముందు ఉండి వేతన సవరణ చేసేంతవరకు పోరాడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, బనగానపల్లె అధ్యక్ష కార్యదర్శులు ,కుళాయి స్వామి ,బాల సంజీవుడు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలంలో త్వరలో వాటర్ ఎయిర్ డ్రోమ్

విశాలాంధ్ర - నంద్యాల /శ్రీశైలం : నవంబర్ మాసం రెండు లేదా మూడో వారంలో సీప్లేన్ ద్వారా ట్రయల్ రన్ నిర్వహించే అవకాశం ఉందని అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం శ్రీశైలంలోని పాతాళ గంగ వద్ద వాటర్ ఎయిర్ డ్రోమ్ ల్యాండ్ అయ్యే బోటింగ్ పాయింట్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నవంబర్ మాసం రెండు లేదా మూడో వారంలో సీప్లేన్ ద్వారా ట్రయల్ రన్ నిర్వహించే అవకాశం ఉందని అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను సూచించారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోప్ వే పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని పర్యాటక రంగ అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ జెట్ ఏర్పాటుతో పాటు ల్యాడర్ కు డెకరేషన్ చేయాలన్నారు. రోప్ వే భవనం, క్యాబిన్, నడకదారుల్లో పారిశుధ్య చర్యలు చేపట్టి పెయింటింగ్ వేసి ఆకర్షణీయమైన రీతిలో తీర్చిదిద్దాలన్నారు. ఆత్మకూరు ఆర్డీఓ ఎం.దాసు, డ్యామ్ ఎస్ఈ రామచంద్రరావు, ఆత్మకూరు, శ్రీశైలం డిఎఫ్ఓలు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, శ్రీశైల దేవస్థానం అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర. నందికొట్కూర్

రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికుల సమస్య లను పరిష్కరించి వారికి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో శనివారం నందికొట్కూరు పటేల్ సెంటర్లో ఆటో కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వి.రఘురాంమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఆటో కార్మికుల సమస్యలని పరిష్కరించడంలో పాలకులు విఫలం అవుతు న్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఆటో కార్మికులపై విధించిన జీవో 21 31 జీవో రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆటో కార్మి కుల సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రమాదకరంగా ఉన్న రోడ్లను నూతన రోడ్లు వేయాలని, మోటార్ వాహనదారుల యాక్సిడెంట్లను నివారించాలని కోరారు. ఆటో కార్మికులకు ప్రమాద బీమా 15 లక్షల రూపాయలు సహజ మరణం కింద రూ.-10 లక్షలుమంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 55 ఏళ్లు పైబడిన ఆటో కార్మికులకు సామా జిక పెన్షన్ నెలకు 7000 మంజూరు చేయాల న్నారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు మద్దతు తెలిపారు. సిపిఐ సీనియర్ నాయ కులు ప్రసాదు, ఏపీ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ పట్టణ నాయకులు కే. నాగేంద్ర, కే. శేషన్న, జి .గౌడ్, వడ్డేమాన్ రవి కుమార్,ఎస్. మధు, బోయ బాలరాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయ కులు మహానంది తాలూకా నాయకులు శివ, చందు, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి నుండి మూడు గ్యాస్ సిలిండర్లు

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

విశాలాంధ్ర, బనగానపల్లె: దీపావళి పండుగ నుంచి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తున్నట్లు ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తప్పకుండా అమలు పరుస్తామని తెలిపారు. పింఛన్ 3000 నుండి 4000 పెంపుదల తో పాటు గ్రామ సచివాలయ సిబ్బందితో ప్రతి నెల ఒకటో తేదీ ప్రజల ఇంటి వద్ద పంపిణీ చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఉద్యోగస్తుల జీతాలు ఒకటో తేదీ అందజేయడం జరుగుతుందని, దీపావళి నుండి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళల ఉచిత బస్సు ప్రయాణం అమలుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ఇసుక అందించడం ద్వారా భవన కార్మికులు, 20 రకాల కార్మికులకు ఉపాధి కలుగుతుందన్నారు. ఇసుక రీచ్ ల వద్ద ప్రజలు స్వతహాగా ఎద్దుల పండ్ల ద్వారా, ట్రాక్టర్ల ద్వారా లోడింగ్ చార్జీలు చెల్లించి ఉచితంగా తీసుక వెళ్ళొచ్చన్నారు. జీఎస్టీ, రాయల్టీ సన్ రైజ్ చార్జీలు రద్దు చేసినట్టు తెలిపారు. వైసిపి నాయకులు ఉచిత ఇసుక విధానంపై రాద్ధాంతం చేస్తున్నట్లు తెలిపారు. వారు చెప్పే అసత్య విషయాలు ప్రజలు నమ్మే పరిస్థితులు లేరన్నారు. గుంతలు పూడ్చడానికి 300 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. డిస్టర్ మేనేజ్మెంట్ కింద 186 కోట్లు , నిధులు మంజూరైనట్లు తెలిపారు. బనగానపల్లె నియోజకవర్గంలో నియోజవర్గ ప్రజల కోసం ఇసుక డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామన్నారు.

దీర్ఘ రోగాలకు ఆయుర్వేదమే సరైన మందు

విశాలాంధ్ర - వెలుగోడు : దీర్ఘకాలంగా వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఆయుర్వేదమే సరైన మందని ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ నాగ రాజు పేర్కొన్నారు. ఆయు ర్వేద వార్షికోత్సవాల సందర్భంగా శనివాంం ఎస్ఎన్ఎస్ఆర్ , జూనియర్ కళాశాల యందు ఆయుర్వేద వైద్య విధానాలపై డాక్టర్ నాగరాజు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ , తెలుగు లెక్చరర్ లింగన్న వైద్య సిబ్బంది ఇస్మాయిల్ వైద్య శిబిరానికి హాజరయ్యారు. ప్రిన్సిపాల్ ఆయుర్వేద ఇతర వైద్య విధానాల గురించి తెలియజేశారు. డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ అనేక దీర్ఘకాలిక రోగాలకు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వెలుగోడు, సామాజిక ఆరోగ్య కేంద్రంలో మందులు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.

ఉత్సాహంగా రగ్బీ పోటీలు...



విశాలాంధ్ర-పాణ్యం.. మండలంలోని ఆర్జీఎం ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశా లలో రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో భాగంగా రెండవ రోజు శనివారం జూనియర్స్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో ఉమ్మడి జిల్లాలకు చెందిన 16 జట్లు పాల్గొన్నాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్జీఎం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎం. శాంతి రాముడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళాభివృద్ధి లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్లోని తమ కళాశాల రగ్బీ ఆటకు ఎంపిక చేయడం హర్షణీ యమన్నారు. రగ్బీ ఆట ద్వారా మహిళలు మానసికంగా, శారీరకంగా ఎదగడమే కాక చదువులోనూ ముందుకు రాణిస్తారన్నారు. కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్, స్పోర్ట్స్ అథారిటీ పరిశీలకులు చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ముంబైకి చెందిన అస్మిత మేనేజర్ వికాస్ చౌరాసియా పాల్గొన్నారు.

1400 లీటర్ల బెల్లం వూటను ధ్వంసం

విశాలాంధ్ర ఆత్మకూర్ రూరల్ : నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరిం టెండెంట్ యస్ రవి కుమార్ అదేశాల మేరకు యన్.కిశోర్ కుమార్ ఆత్మకురు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అధ్వర్యంలో ఎమ్.వీరాస్వామి పి.జగదీష్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి శనివారం ఆత్మకూర్ మండల పరిధిలో గల కొట్టాలచెరువు గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీకి సిద్ధం చేసిన 1400 వందల లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. దాడుల్లో కానిస్టేబుల్ యం.రామ చంద్రుడు,పి.బాదుల్లా, టీ.కృష్ణుడు, యన్.సత్యనారాయణ రాజు, అంజినేయులు పాల్గొన్నారు.

ముగిసిన పల్లె పండుగ

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: మండలంలో ఈనెల 14వ తేదీ నుండి వివిధ గ్రామాల్లో ప్రారంభమైన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు శనివారం ముగిసాయి. చివరి రోజు మండల కేంద్రంలోని ఉయ్యాలవాడలో నాలుగు పనులకు సంబంధించి రూ. 28 లక్షలతో జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్మించనున్న సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు కమతం వీధిలో భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, పంచాయతీరాజ్ ఏఈ వెంకటయ్య, ఈఓపిఆర్డీ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు గగ్గర వెంకటేశ్వర్లు, సర్పంచ్ మేకల ఓబులేస్, మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సాగునీటి సంఘం మాజీ చైర్మన్ ఆకుల వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు న్యాయం చేయాలి

విశాలాంధ్ర బనగానపల్లె: నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ రాముడు పోలీసు కానిస్టేబుల్ మహేష్ బైక్తో ఢీకొనగా తనకు, కూతురు లక్ష్మీప్రసన్నకు కాలుకు రక్త గాయం కావడంతో పాటు బైకు సెల్ డ్యామేజ్ అయ్యిందని తెలిపారు. సోమవారం ఉదయం 8:46 నిమిషా లకు ఎస్సార్ బీసీ కాలువ వద్ద అవుకు పిఎస్ కు చెందిన కానిస్టేబుల్ మహేష్ సెల్ ఫోన్ తో మాట్లాడుతూ నిర్లక్ష్యంగా బైక్ నడుపుతూ తన బైక్ను ఢీకొనడం జరిగిందని తెలిపారు. కానిస్టేబుల్ మహేష్ తనకు హాస్పిటల్ ఖర్చులు, సెల్ఫోన్ మరమ్మతులు, బైక్ మరమ్మత్తులు చేయించలేదని తనకు న్యాయం చేయాలని ఆయన బనగానపల్లె సిఐ, ఎస్సైని కోరారు.

లక్ష రూపాయలు చెల్లించి టీడీపీ శాశ్వత సభ్యత్వాన్ని పొందిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

విశాలాంధ్ర - నంద్యాల : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.లక్ష రూపాయలు కట్టిన వారికి టీడీపీ నుండి శాశ్వత సభ్యత్వం అందిస్తుందని, ఈ నేపథ్యంలో నంద్యాల వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని కోరారు. మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్ లక్ష రూపాయల సభ్యత్వాన్ని తీసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, మార్కెట్ సభ్యులు తులసి రెడ్డి, డాక్టర్ రవికృష్ణ, వాకా వరప్రసాద్ పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వంతో ఎంతో ఉపయోగం

విశాలాంధ్ర బనగానపల్లె : స్థానిక టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర ఆర్ అండ్బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి టీడీపీ సభ్యత్వా లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తాను తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం లక్ష రూపాయలతో తీసుకున్నట్లు పేర్కొన్నారు. 100 రూపాయలతో టిడిపి కార్యకర్తలు సభ్యత్వం తీసుకుంటే ఏదైనా ప్రమాదంలో మరణిస్తే ఐదు లక్షల రూపాయలు ప్రమాద భీమా ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మిట్టపల్లి సర్పంచ్ యడమ కంటి తులసి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఖాసింబాబు, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, నలాం పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నేటినుంచి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. రూ ,వంద చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ.2లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను రూ.5 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు దగ్గరయ్యేలా పార్టీ పనిచేస్తుండడంతో సభ్యత్వాలకు ఆదరణ పెరిగిందన్నారు.

గౌరవానికి ప్రతీక..

విశాలాంధ్ర - నంద్యాల : టీడీపీ సభ్యత్వం ఆత్మ గౌరవానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. నంద్యాల టౌన్ లో 24 వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ సాయిరాం రాయల్ , జ్యోతి రాయల్, నడిగడ్డ ఇక్బాల్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్ర మాన్ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, మార్కెట్ మెంబర్ తులసిరెడ్డి శనివారం ప్రారంభించారు. ఫయాజ్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వానికి టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్టీఆర్ ఆనాడే బీజం వేశారని తెలిపారు. అదే స్ఫూర్తితో, అన్నఆశయ సాధన కోసం అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుకు వెళ్తున్నారని అన్నారు.

నందికొట్కూరులో ..

విశాలాంధ్ర. నందికొట్కూరు : కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ దేయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం ఇరువురు వేరువేరుగా నందికొట్కూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి స్వగృహం నందు ఎంపీ బైరెడ్డి శబరి టిడిపి పార్టీ సభ్యత్వం నమోదును కార్యకర్తల సమక్షంలో ప్రారంభించారు. అదేవిధంగా మండల పరిధిలోని అల్లూరు గ్రామం నందు నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానంద రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జయసూర్య టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలి

విశాలాంధ్ర జూపాడు బంగ్లా: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిడిపి నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాని శనివారం మండలం లోని తుడిచేర్ల గ్రామం లో టీడీపీ మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమా ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ టిడిపి పార్టీ సభ్యత్వ ను ప్రతి కార్యకర్త,ప్రతి ఒక్కరూ వంద రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకొని, 5 లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చు ఆయన తెలిపారు. భారతదేశంలో ఏ పార్టీ చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీడీపీ పార్టీ కార్యకర్తల సంక్షేమంకోసం వేల కోట్లు ఖర్చు చేసి కార్యకర్తలకు అండగా నిలిచారని ఆయన తెలిపారు. కావున ప్రతి ఒక్క కార్యకర్త టిడిపి పార్టీ సభ్యత్వం తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాగేంద్ర గౌడ్, వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు పట్టణంలో..

విశాలాంధ్ర ఆత్మకూరు టౌన్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పట్టణంలో 48వ, 40 వ, బూత్ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు కంచర్ల గోవిందరెడ్డి ప్రారం భోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ల ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణ అధ్యక్షుడు జెట్టీ వేణు,ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెద్దన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర రుద్రవరం : రైతుల సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశామని తహసీల్దార్ మల్లికార్జునరావు తెలిపారు. శనివారం మండలంలోని పెద్ద కంబలూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలకు సంబంధించి 105 దరఖాస్తులను స్వీకరించారు. వీటిని ఆన్లైన్లో నమోదు చేసి పరిష్కారం కోసం ఉన్న తాధికారులకు పంపడం జరుగుతుందని తెలిపారు.

నాటుసారా విక్రేత అరెస్టు

విశాలాంధ్ర. నందికొట్కూరు : మిడుతూరు మండలం దేవనూర్ గ్రామంలో శనివారం నంది కొట్కూరు అబ్కారీ పోలీసులు జరిపిన దాడులలో సుమారు 20 లీటర్ల నాటుసారా అమ్ముతున్న దారం లక్ష్మమ్మ (40)ని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసి, ఆమెను తదుపరి ఆదేశాల కొరకు నందికొట్కూరు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచడం జరిగిందని ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు తెలిపారు.

డీఈవోను కలిసిన అమీర్ భాష

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారిగా జనార్దన్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్య క్షులు అమీర్ భాష నంద్యాల డీఈవో కార్యాలయంలో శనివారం కలిశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రవేటు పాఠశాలల యాజమాన్యం సంఘం తరపున పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

యానిమల్ డే

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణం ఎల్కేఆర్ గ్లోబల్ స్కూల్లో ప్రీ ప్రైమరీ సెక్షన్ వారిచే యానిమల్ డే ప్రోగ్రాం ఎంతో ఘనంగా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా నంద్యాల పట్టణ టూ టౌన్ ఎస్ఐ సురేష్ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జే. మురళీనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు పిల్లలను మాన సికంగా, నైపుణ్యవంతంగా తయారు చేయడంలో యాక్టివిటీస్ పెరుగుతుందని చెప్పారు.

ఆవుల సంచారంతో ఆటంకాలు

విశాలాంధ్ర, రుద్రవరం : మండల కేంద్రంలోని పెద్దమ్మ బైలు నుండి అమ్మవారి శాల మీదుగా డొంక వరకు ప్రధాన రహదారిలో నిత్యం ఆవులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ గ్రామస్తులకు తీవ్ర ఇబ్బం దులను కలగజేస్తున్నాయని గ్రామస్తులు అంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే మూడు ప్రాంతాల్లో ఆవులు వచ్చాయంటే అనర్థాలతోపాటు ఆటంకాలు ఎదుర్కో వాల్సి వస్తుందంటున్నారు. అధికారులు స్పందించి ఆవుల గుంపులను నడిరోడ్డుపై తిరగకుండా చర్యలు తీసుకొని ప్రజలను రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వడ్డెర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర, మిడుతూరు : రాష్ట్రంలో వడ్డెర్ల ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించాలని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి శనివారం నంద్యాల వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు చక్రధర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశం న్యూయార్క్ నగరంలో నవంబర్ 18 నుంచి 22 వరకు జరిగే 79వ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సమావేశాలో మన భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ మాట్లేందుకు అవకాశం కలిగినందుకు నంద్యాల ఎంపీకి వడ్డెర సంఘం తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లో అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణం ,రైల్వే జోన్ ఏర్పాటుకు ముందడుగు పడడం, సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజలందరూ టిడిపికి అండగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు జనార్దన్ ,మంజుల సుబ్బరాయుడు, సుంకన్న, గోపాలు, సంపంగి శీను తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు ఎంపిక

విశాలాంధ్ర ఆత్మకూరు టౌన్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 9 తరగతి చదువు తున్న శివ కీర్తి ఖోఖో యందు అండర్ -17 విభాగం నందు రాష్ట్ర సాయి ఎస్జిఎఫ్ కి ఎన్నికైంది.. బి.సలోమి యోగా యందు అండర్-17 విభాగము నందు ఎన్నిక అయినది. వీరిని పాఠశాల ఎస్ ఎం ఎస్ చైర్మన్ ఎం. ఖాజావలి అభినందించారు. విద్యార్థుల అభివృద్ధికి ఆటలు ముఖ్యమని తెలియజేశారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు షేహనాజ్ వున్నిసా అభినందించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు శంకర్ పి.ఈడి, ఉపాధ్యాయ బృందం అభినందించింది.

భూసమస్యల పరిష్కారానికి గ్రామసభలు

విశాలాంధ్ర-చాగలమర్రి .. రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ విజయ్కుమార్ అన్నారు. మండలంలోని మల్లెవేముల గ్రామంలో శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో ఏవైన భూ సమస్యలు వచ్చి ఉంటే వాటిని రాత పూర్వకంగా దరఖాస్తు ఇస్తే నెల రోజుల లోపు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామ సభకు రాలేని వారు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలన్నారు.

మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కార్తీకమాస ఉత్సవాలకు ఆహ్వానం

విశాలాంధ్ర, బనగానపల్లె: యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాస ఉత్సవాల ఆహ్వాన పత్రిక ను యాగంటి ఆలయ ఈవో చంద్రుడు రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇంద్రమ్మ దంపతులచే ఆవిష్కరించారు. అదేవిధంగా ఉమామహేశ్వర స్వామి దర్శించుకోవాలని బీసీ దంపతులను ఈవో చంద్రుడు కోరారు. యాగంటి పల్లె ఉపసర్పంచ్ మౌళీశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

రుద్రవరంలో రెండు డయేరియా కేసులు

విశాలాంధ్ర రుద్రవరం : రుద్రవరంలోని ఎస్సీ కాలనీలో ఒకరికి, చెన్నుని పేటలో మరో మహిళకు డయేరియా సోకడంతో తీవ్ర అస్వస్థకు గురైనట్లు కాలనీవాసులు తెలిపారు. వీరిలో ఒకరిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి, మరొకరిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి 108వాహనం లో తరలించినట్లు కాలనీవాసులు తెలిపారు. గ్రామంలోని పలు కాలనీలలో పారిశుద్ధ్యం లోపించి తాగునీరు కలుషితం కావడంతో రోగాలు ప్రబలుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మంచి నిర్ణయంతో పెట్టుబడి పెట్టాలి

విశాలాంధ్ర-పాణ్యం : మనం సంపాదించిన సంపాదనను మంచి ఆలోచనతో నిర్ణయంతో వ్యాపారంలో పెట్టుబడి పెట్టాలని ఎస్ఐఎస్ ఎం మేనేజింగ్ డైరెక్టర్ జ్ఞాన సాయి విశ్వనాథుని పేర్కొన్నారు. శనివారం ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఐఈఈఈ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్రాన్స్ఫా ర్మింగ్ డ్రీమ్స్ ఇంటూ ఫైనాన్స్ రియాలిటీ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థికంగా బలపడటానికి అవసరమైన వనరులు ఏర్పాటు చేసుకోవడంలో పవర్ అండ్ ఎలక్ట్రానిక్ సొసైటీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఉద్యోగం వ్యాపారం తదితర వృత్తుల ద్వారా సంపాదించిన సంపాదన ఇతర వ్యాపారంలో పెట్టుబడి పెట్టే సమయంలో సరైన మార్గం నేర్చుకోవడంతో వ్యాపారాలు మరింత అభివృద్ధి సాధిస్తాయి అన్నారు. ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్, డీన్ రామిరెడ్డి, హెచ్ఓడి నాగ భాస్కర్ రెడ్డి, కోఆర్డినేటర్ విజయ్ సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజల హక్కుల కోసం ఉద్యమిద్దాం

మాట్లాడుతున్న బ్రహ్మారెడ్డి

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు, రాజశేఖర్

- భారతదేశం సమాజమార్పు కామ్యూనిస్టులతోనే సాధ్యం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర,ఓర్వకల్లు : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఉద్యమించా లని భారతదేశం సమాజ మార్పు కామ్యూ నిస్టులతోనే సాధ్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య అన్నారు. శనివారం ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ సమీపంలోని ఏరో వన్ హోటల్లో సీపీఐ ఆధ్వర్యంలో సీపీఐ కర్నూలు నగర కార్యదర్శి పి.రామ కృష్ణారెడ్డి అధ్యక్షతన, రాజకీయ, సైద్ధాంతిక శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు నలిగిపోతున్నారని అన్నారు. యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, దేశంలో ఉండే యువకుల నైపుణ్యతను పెంచేందుకు, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులతో పాటు, ప్రత్యేక యూనివర్సిటీలను నిర్మిస్తామని, విదేశాలతో పోటీపడే నైపుణ్యతను యువతలో పెంపొందిస్తామని, తీరా మూడోసారి అధికారంలోకి వచ్చాక కూడా వాటి ఊసేత్తడం లేదన్నారు. విదేశాల్లో ఉండే నల్లధనాన్ని తీసుకొచ్చి, పేదల అకౌంట్లో వేస్తామని, అదేవిధంగా మహిళలకు ప్రత్యేక బడ్జెట్లో కేటాయిస్తామని, అనేక హామీలు ఇచ్చారని వాటిని ఏమాత్రం కూడా అమలు చేయలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు సీపీఐ కార్యకర్తలు ఉద్యమించేం దుకు, ప్రజలను చైతన్యపరి పరచాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు గ్యాస్ సిలిండర్ ధర రూ.410 ఉంటే, ప్రస్తుతం రూ.1100లకు ఎగబాకిం దని దీంతో నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి కుటుం బాలకు అదనపు భారంగా మారిందని అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్న వారు దాదాపు లక్షల్లో ఉన్నారని అన్నారు. రేషన్ షాపుల ద్వారా నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందించాలని అన్నారు. అధిక ధరలను అరికట్టడంలో, పెరిగిన ధరలను తగ్గించడంలో, ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్టపరచడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. జిల్లాలో చాలా మంది నిరుపేదలకు గతంలో వేలాది ఎకరాల భూములు పంచిన చరిత్ర సీపీఐ పార్టీదని అన్నారు. అదే పద్ధతిలో కర్నూల్ నగరంలో ఉండే నిరుపేదలకు కూడా భూములు పంచేందుకు సీపీఐ పార్టీ సిద్ధంగా ఉందని, ఆ వైపున సీపీఐ నాయకులు ప్రజలను చైతన్యపరిచి, పేదలకు న్యాయం జరిగే వరకూ పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప, ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, నగర సహాయ కార్య దర్శులు చంద్రశేఖర్, మహేష్, శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు కుమార్, బీసన్న,నల్లన్న,అన్వర్,ఈశ్వర్,వెంకటేష్, సోమన్న,మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గిడ్డమ్మ,శ్రావణి, ఓర్వకల్లు మండల కార్యదర్శి రమేష్, కర్నూలు రూరల్ మండల కార్యదర్శి సురేంద్ర యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శరత్ కుమార్, సీపీఐ నాయకులు,ప్రజాసంఘాల నాయకులు

ప్రజా సమస్యలు సత్వరం పరిష్కరించాలి : మంత్రి టీజీ భరత్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సత్వరం పరిష్కరించాలని మంత్రి టి.జి. భరత్ ఆదేశించారు. శనివారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో నగర అభివృద్ధి పనులపై నగరపాలక అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. సచివాలయ సిబ్బంది స్థానిక కార్పొరేటర్లతో సమన్వయం చేసుకుంటూ, క్షేత్ర స్థాయిలో చిన్నపాటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఏవైనా కష్టతరమైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకోరావాలని సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రతి ఇంటికి పగటి పూటే నీరు అందించే లక్ష్యానికి సంబంధించి పురోగతి, చేపట్టిన చర్యలపై ఆరా తీశారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. పార్కు స్థలాల అన్యాక్రాంతం, రహదారుల ఆక్రమణలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు. గార్గేపురం డంప్‌యార్డు వద్ద మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ప్లాంట్ నిర్మాణ పనులపై అడిగి తెలుసుకున్న మంత్రి, వాటి నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అర్బన్ డెవలప్మెంట్‌పై మంత్రికి అధికారులు వివరించారు. మంత్రి మాట్లాడుతూ నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, బళ్ళారి చౌరస్తా నుండి బస్టాండ్ వద్దకు ఎస్.ఏ.పి. క్యాంపు మీదుగా రహదారి నిర్మాణానికీ సంబంధించిన అనుమతుల ప్రక్రియ బజి స్థాయిలో ఉందని, త్వరలో అన్ని పూర్తై పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల వద్ద మలుపు విస్తరణకు సంబంధించి ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలిస్తారని, దుకాణ దారులకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపిస్తామన్నారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట వరకు రహదారి విస్తరణకు సంబంధించి, స్థల బాధితులకు న్యాయం చేసి పనులు త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. నగరాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని, పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ఆనంద్ థియేటర్ వద్ద హంద్రీ నది తీరాన, బుధవారపేట ప్రాంతాల్లో పార్కుల నిర్మాణానికి అడుగులు వేస్తున్నామన్నారు

3 స్కానింగ్ కేంద్రాలకు అనుమతి

విశాలాంధ్ర , కర్నూలు వైద్యశాల:- జిల్లాలో కొత్తగా 3 స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్‌లకు జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ ఆమోదం తెలిపామని కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో పిసి పిఎన్డిట జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. 7వ అదనపు జిల్లా జడ్జి భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఎంహెచ్ఓ డా.భాస్కర్ పాల్గొన్నారు.

జాతీయ రహదారులను పూర్తి చేయండి

విశాలాంధ్ర. బ్యూరో. కర్నూలు : జాతీయ రహదారుల నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా నేషనల్ హైవేస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జాతీయ రహదారుల నిర్మాణాలు, భూసేకరణ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్‌హెచ్ 44 కర్నూలు-కడప రోడ్డు, సఫా కాలేజీ నుండి ఆత్మకూరు రోడ్డు, సూరత్ -చెన్నై రోడ్డు, మంత్రాలయం బైపాస్ రోడ్డు, నగరి-జడ్చర్ల రోడ్లకు నష్ట పరిహారాన్ని పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుదలను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని ప్రకటించి అధికారంలోకి వచ్చిన 4 నెలలకే ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపడం సరికాదని, పెంచే విద్యుత్ చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ నాయకుల ముఖ్య సమావేశం నిర్వహించారు. సమీవుల్లా మాట్లాడుతూ ఎఫ్ పిపిసిఎ చార్జీల పేరిట ప్రజలపై 6072 కోట్ల భారాన్ని విధిస్తూ ఏపీ విద్యుత్ రెగ్యులేటర్ కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఇప్పటికే ధరలో పెరుగుదల, ఉపాధి సన్నగిల్లి ఆదాయాలు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై ఇలా విద్యుత్ భారం మోపడం దారుణమన్నారు. ఏనాడో వాడిన కరెంటుకు ఏళ్లు గడిచిపోయాక అదనంగా చార్జీలు పెంచాలన్న ఎఫ్ పిపిసిఎ విధానం మోసపూరితం అన్నారు. ప్రపంచ బ్యాంక్ ఆదేశిత విద్యుత్ సంస్కరణలో దుర్మార్గమైన షరతులలో ఇది ముఖ్యమైందని, 2022-23 సంవత్సరంలో వాడిన కరెంటుకు నవంబర్ నుండి 2026 జనవరి వరకు కొన్ని నెలలో యూనిట్ దాదాపు 0.83 పైసలు అదనంగా చెల్లించాలని తాజా ఉత్తర్వు ఇచ్చిందని ఇది విద్యుత్ వినియోగదారులకు పెనుభారమని పేర్కొన్నారు. ఉదాహరణకు నెలకు 35 యూనిట్ల కన్నా తక్కువ వాడేవారు ఇప్పుడు యూనిట్‌కు 1.90 పైసలు చొప్పున చెల్లిస్తున్నారని, ఇకపై 2.75 పైసలు చెల్లించాల్సి వస్తుందని ఇప్పుడు అమాంతం 44 శాతం పెంచడం దారుణమని, ప్రజలపై వేసిన ట్రూ ఆఫ్ చార్జీల భారాన్ని ప్రభుత్వం రద్దు చేయనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీరేష్, మల్లికార్జున గౌడ్,నరసింహులు, కాజా, రామాంజనే యులు, నాగన్న అజారుద్దీన్, రవి, ఖాదర్,సమీర్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

భారత యోగ సంఘం కార్యవర్గ సభ్యుడిగా అవినాష్ శెట్టి

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : హిమాచల్ ప్రదేశ్‌లోని ఉనాలో ఈనెల 24వ తేదీన జరిగిన యోగ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎన్నికలలో ఏం. అవినాష్ శెట్టి కార్యవర్గ సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అడ్వకేట్ అమిత్ మెహతా శనివారం ప్రకటించారని యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. నూతన కార్యవర్గం 2025 నుంచి 2029 వరకు కొనసాగుతుందని తెలిపారు.

పన్ను వసూళ్ల లక్ష్యాలను సాధించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరపాలకకు రావాల్సిన ఆస్తి, నీటి పన్ను వసుళ్లలో లక్ష్యాలను సాధించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్బిఐ కాలనీలోని కౌన్సిల్ హాలులో రెవెన్యూ విభాగంపై సమీక్ష నిర్వహించారు. అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేలు, ఆర్ఐలు, సచివాలయ అడ్మిన్లు, ఎమినిటీస్ కార్యదర్శులు హాజరయ్యారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రణాళికలు రూపొందించుకొని పన్ను వసూళ్లు వేగవంతం చేయాలన్నారు.

గడియారం హాస్పిటల్లో వసతులు కల్పించండి

విశాలాంధ్ర, జిల్లా పరిషత్ కర్నూల్ : స్థానిక గడియారం హాస్పిటల్‌లో వసతులు కల్పించాలని కోరుచూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే టిటిడి పాలకమండలి బోర్డు మాజీ సభ్యులు పిమురళీకృష్ణ శనివారం నగర కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాషతో కలిసి నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్రబాబుకు వినతిపత్రం సమర్పించారు. మురళీకృష్ణ మాట్లాడుతూ నగరంలో ఎంతో ఘన చరిత్ర కలిగిన గడియారం హాస్పిటల్‌లో గతంలో కొన్ని వందల డెలివరీలు జరుగుతుండేవని కాలక్రమేనా అక్కడ వైద్యులు, సిబ్బంది, వసతులు లేక డెలివరీ కేసులు తగ్గుముఖం పట్టాయని, తక్షణమే గైనకాలజిస్టును, పీడియాట్రిస్టును, జనరల్ ఫిజీషియన్‌ను, సిబ్బందిని వసతులను కల్పించాలని కోరారు.

వాహనదారులు నియమాలు పాటించాలి

విశాలాంధ్ర తుగ్గలి : వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలని సి.ఐ పులి శేఖర్.. అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక తుగ్గలి, గుంతకల్లు, గుత్తి ప్రధాన రహదారి కూడలిలో వాహనాలను ఆపి రికార్డులను పరిశీలించారు వాహనదారులతో మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ద్విచక్ర వాహనం వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనాల రికార్డులు కలిగి ఉండాలని మద్యం తాగుతూ,మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని తెలిపారు సూచించారు. తనిఖీలలో తుగ్గలి ఎస్సై కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వాహనాలు ఇష్టానుసారం నిలపరాదు

విశాలాంధ్ర, కోడుమూరు : వాహనాలు ఎక్కడబడితే అక్కడ నిలిపితే చర్యలు తప్పవని, గూడూరు రోడ్డు వద్ద నుంచి పాత బస్టాండ్ సెంటర్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కోడుమూరు ఎస్సై ఏపీ శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన స్థానిక తుల్జా భవాని ఆలయం వద్ద గూడూర్ రోడ్డు సెంటర్లో డ్రంక్ అండ్ డ్రైవ్,వాహనాల రికార్డుల తనిఖీలు నిర్వహించారు. తోపుడు బండ్లు, ఆటోలు, ద్విచక్ర వాహనదారులు ఆర్టీసీ బస్సుల రాకపోకులకు, నిలుపుదలకు ఇబ్బందులు కలిగించరాదని తెలిపారు.

ఘనంగా అమరవీరుల సంస్మరణ దినం

విశాలాంధ్ర. సిబెలగల్ : సి.బెళగల్ పోలీస్‌స్టేషన్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా శనివారం పోలీసులు ఓపెన్ హౌస్ కార్య క్రమాన్ని నిర్వహించారు. సి.బెళగల్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యా ర్థులకు పోలీస్ స్టేషన్ విధులు, పోలీసులు ఉపయోగించే ఆయుధాలు మొదలగు వాటి గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా ఎస్సై ఎం.తిమ్మారెడ్డి పోలీసులు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర-ఆదోని క్రైమ్: నెట్టకల్లు గ్రామం సమీపంలో రోడ్డు ప్రమాదంలో శనివారం తెల్లవారుజామున బోయ నాగిరెడ్డి(50) మృతి చెంది నట్లు పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన బోయ నాగిరెడ్డి తెల్లవారు జామున తోపుడు బండిలో పశువులకు గడ్డి తీసుకొని వెళుతుండగా ఇసుక ట్రాక్టర్ ఢీకొట్టడంతో మృతి చెందాడు. కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఏఐఎస్ఎఫ్ మహాసభల కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు .. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర డిమాండ్ చేశారు. నవంబర్ 12,13వ తేదీలో ఆదోని పట్టణంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 30వ మహాసభలను జయప్రదం చేయాలని శనివారం కరపత్రాలు విడుదల చేశారు. విద్యప్రైవేటీకరణ విద్య కార్పొరేటీకరణ విద్యాకాషాయీకరణకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబి స్తున్న విద్యా వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఉన్నత చదువులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను వైద్య విద్యను పేదలకు దూరం చేస్తున్న జీవో 107, 108 రద్దు చేయాలని కోరారు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర పోస్టులు భర్తీ చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు కేవలం 52 రూపాయలు మాత్రమే కేటాయించడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు కార్యదర్శి సామీర్, అబ్దుల్ ఖాదర్, దస్తగిరి, శంకర్, వీరేష్, విష్ణు, సంతోష్, నాని, మహేష్, రఘు పాల్గొన్నారు

ప్రజలకు హాని కలిగించే యురేనియం తవ్వకాలను నిలిపివేయాలి

విశాలాంధ్ర-దేవనకొండ:- మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్‌లో ప్రజలకు హాని కలిగించే యురేనియం త్రవ్వకాలను నిలిపి వేయాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు రవి, రామంజి, భాస్కర్, మధులు డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల ప్రతినిధి బృందం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి అనంతరం తాసిల్దార్‌కు నతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవనకొండ మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్ట్ నందు యురేనియం త్రవాకాలకు సంబంధించి చర్యలు తీసుకుంటున్నట్టు కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ పరిసర గ్రామాల ప్రజలు తీవ్రభయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. యురేనియం త్రవ్వకాలకు అనుమతి ఇస్తే ప్రజల ప్రాణాలకు హాని కలిగించే యురేనియం ధాతువు వలన తీవ్ర ప్రాణాపాయ ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. అంతేకాక కప్పట్రాళ్ల, పి.కోటకొండ, చెల్లెలచెలిమెల, జిల్లేడుబుడకల తదితర రెవెన్యూ గ్రామాల రైతులకు చెందిన దాదాపు 2000 ఎకరాల ఆయకట్టు విస్తీర్ణం దెబ్బతినే అవకాశాలు ఉన్నాయన్నారు. అలాగే యురేనియం ఉత్పత్తి కారణంగా ప్రవహించే వ్యర్థ పదార్థాలు సమీప కాలువల ద్వారా చెంతనే ఉన్న హంద్రీ-నీవా కాలువలో చేరి కలుషితమై కాలువల ద్వారా ప్రవహిస్తూ హంద్రీ నది అలాగే తుంగభద్ర నది, కృష్ణానదుల ద్వారా సముద్రంలో కలిసే అవకాశం ఉన్నందున త్రాగునీటికి, సాగునీటికి ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందన్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ఏ చర్యకైనా విద్యార్థి, యువజన సంఘాలుగా వ్యతిరేకిస్తామని పేర్కొన్నారు. యురేనియం త్రవ్వకాలకు అనుమతులు ఇవ్వకుండా నిలిపివేసి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలను సమీకరించి విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు నరేష్, సురేంద్ర, శ్రీరాములు, రవితేజ, భరత్ పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, బ్రాంచ్ కార్యాలయం: 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్‌నగర్, రెవిన్యూ కాలనీ, వార్డ్ నం.51, విద్యుత్ భవన్ ఎదుట, ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు-518002

అనుబంధం-4-ఎ [(నిబంధనల 8(6) చూడుము)] ఇ-వేలం మరియు విక్రయం కొరకు బహిరంగ ప్రకటన(అనుబంధం-4-ఎ), (నిబంధన 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") కింద 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015 వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్)**కి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. రూ.3,70,289 ల బకాయిలను రాబట్టుకునేందుకు హెచ్‌హెచ్‌ఎఫ్ అధీకృత అధికారి ("ఏఓ") **"ఎక్కడ ఉన్నది ఉన్నట్లు & ఏమున్నది అది ప్రాతిపదిక"**పై విక్రయించే హక్కుతో చట్టంలోని 13(12) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం స్వాధీనం చేసుకున్న ఈ కింద పేర్కొన్న రుణ ఖాతాల్లో హామీగా పెట్టబడిన ఆస్తి/లను విక్రయించెదరు. దిగువ సంతకందారు వెబ్‌సైట్: **www.bankeauctions.com**లో ఏర్పాటు చేసిన ఇ-వేలం వేదిక ద్వారా విక్రయాన్ని నిర్వహించెదరు.

వ. నం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత తేదీ	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ చేసే తేదీ
1.	1. శ్రీ హరిజన గోపీనాథ్, తండ్రి దస్తగిరి (రుణగ్రహీత), 2. శ్రీమతి ఆర్.రాధాదేవి (సహ-రుణగ్రహీత), 3. శ్రీమతి రాచపోగుల రాములమ్మ, (సహ-రుణగ్రహీత-2) అందరూ నివసించునది: ఆర్/ఓ. హెచ్.నం. 8-148-31, ఇందిరానగర్, డోన్, కర్నూలు, ఏపీ-518222.	12/04/2024 రూ.2,96,280 బిడ్ పెంపుదల మొత్తం: 10,000/-	కర్నూలు జిల్లా పరిధి మరియు డోన్ సబ్ జిల్లా పరిధిలో డోన్ మున్సిపాలిటీ వార్డ్ నం. 8, డోన్ టౌన్ లో ఉన్నది 70 చదరపు గజాలు విస్తీర్ణపు కొలత, సర్వే నం.364/2బిలో హౌస్ నం.8-148-31 యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు : తూర్పు : ప్లాట్ నం.12, పడమర : ప్లాట్ నం.14, ఉత్తరం : ప్లాట్ నం.78, దక్షిణం : రాస్తా	05-08-2024 15/10/2024 నాటికి మొత్తం బకాయి రూ. 3,70,289/-	రూ. 14,11,200 డిపాజిట్ చేయు ధరావత్తు సొమ్ము (ఇఎండీ) రూ. 1,41,120	23-నవంబరు- 2024 ఉ.11.00 నుంచి 14.00 గం. ఇఎండీ చివరి తేదీ: 29-నవంబరు-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం 30-నవంబరు-2024 ఉ.11.00 నుంచి 13.00 గం.

చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:-HHFLTDAPKURKURLA487 డి) ఐఎఫ్‌ఎస్‌సి కోడ్:-HDFC0004989

[illegible]

www.bankeauctions.com

ప్రదేశము: కర్నూలు జిల్లా, తేదీ: 27-10-2024 — అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

[illegible]

చిన్నమర్రివీడులో జలజీవన్ మంజూరు

విశాలాంధ్ర -గోనెగండ్ల: చిన్నమర్రివీడు గ్రామంలో రూ.58లక్షలతో జలజీవన్ పథకం మంజూరు అయిన్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి తెలిపారు.శనివారం చిన్న మర్రివీడు గ్రామంలో ప్రతివార్డు తిరిగి కాలనీ వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉచిత గ్యాస్ 3 సిలిండర్ల దీపావళి పండుగకు ఈ పథకం మంజూరు చేస్తామని అన్నారు. పెన్షన్, రేషన్ కార్డులు,జనవరి నెల ప్రారంభం అవుతాయి అని తెలిపారు.గ్రామంలో ఏమైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. కాగా ఉపాధ్యాయులు హైస్కూల్ కు ప్రహరీ గోడ నిర్మించాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం ఇవ్వగా గోడ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మణి మంజీరా, తహశీల్దార్ కుమారస్వామి,పీర్ ఏఈ శంకర్,సీఐ గంగాధర్, తెలుగు దేశం పార్టీ నాయకులు, నజీర్ సాహెబ్, తిరుపతయ్య, డాక్టర్ శ్రీనివాసులు,మెహన్, తిమ్మారెడ్డి, బేతాళ బడేసా, షేక్ షావలి, అక్బర్, ఎర్రబాడు శ్రీనివాసులు, పలు శాఖల అధికారులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత డీఎస్సీ కోచింగ్ దరఖాస్తుల గడవు పొడిగింపు

విశాలాంధ్ర, కర్నూల్ రూరల్ : ఉచిత డీఎస్సీ కోచింగ్ కొరకు దరఖాస్తులను 27 వ తేదీ వరకు పొడిగించారు. అర్హులైన ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహికులు ఉచిత డీఎస్సీ శిక్షణ రెసిడెన్షియల్ నాన్ రెసిడెన్షియల్ ప్రతిపాదిక ఇవ్వవచ్చును. ఉచిత శిక్షణ పొందగోరే విద్యార్థులు ఈనెల 27వ తేదీ లోపు జ్ఞానభూమి వెబ్ పోర్టల్‌లో అత్యంత సరళమైన రీతిన దరఖాస్తు నమోదు చేసుకొనుటకు సేవలు పొందుపరచడం జరిగినది. నవంబర్ 03వ తేదీ ఆన్‌లైన్ స్క్రీన్ టెస్ట్ నిర్వహించి అర్హులుగా నిర్ధారింపబడిన విద్యార్థులకు ఎంపానెల్ చేయబడిన శిక్షణ సంస్థలను ప్రాధాన్యత క్రమంలో ఎంచుకోవడానికి వెసలుబాటు కల్పించడం జరిగింది. ఈ సువర్ణ అవకాశాన్ని అర్హులైన ఎస్సీ మరియు ఎస్టీ వర్గాలకు చెందిన అభ్యర్థులు. సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సమాఖ్య అధికారి తెలిపారు.

గ్రామసభలతో సత్వర పరిష్కారం

విశాలాంధ్ర, నందవరం .. రీ సర్వే గ్రామాల్లో భూ సమస్యను పరిష్కరించడానికి గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. శనివారం ధర్మపురం గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే భూ సమస్యల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ రీ సర్వే వల్ల కొన్ని గ్రామాల్లో రైతులు అనుభవంలో ఉన్న భూమి కన్నా ఎక్కువ, తక్కువ రావడం జరిగిందని, అర్జీలను పరిశీలించి రైతులకు న్యాయం చేస్తామన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు... ప్రతి కుటుంబానికి అండ

విశాలాంధ్ర, కల్లూరు : టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు ప్రతి కుటుంబానికి అండగా ఉండడంతో పాటు పలు ప్రయోజనాలు చేకూరుతాయని ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. మండలంలోని బొల్లవరం గ్రామంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామంలో టీడీపీ జెండా ఆవిష్కరించి సభ్యత్వాలు ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ 100 లతో సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబసభ్యులకు, విద్యా, ఉద్యోగ,,వైద్య సహాయం పొందవచ్చన్నారు. దేశంలో ఏ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. కార్యక్రమంలో మండలం అధ్యక్షుడు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డి.రామాంజనేయులు, తడనకన పల్లె సర్పంచ్ సహారా బీ,పుసులూరు ప్రభాకర్ రెడ్డి,ఉలిందకొండ ఇవీ రమణ, సర్పంచ్ మంగమ్మ,మాజీ ఎంపీపీ మాదేశ్, రేమదూరు బజార్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా. బ్రాంచ్ చిరునామా: 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్‌నగర్, రెవిన్యూ కాలనీ, వార్డ్ నం.51, విద్యుత్ భవన్ ఎదుట, ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు-518002. www.hindujahousingfinanace.com

అనుబంధం-4 — **స్వాధీనత ప్రకటన** (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియచేయునది ఏమనగా.. హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (యాక్ట్ నం.54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు ఈ కింద పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ గాను హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతల/హామీదారు పేరు /రుణఖాతా	డిమాండ్ నోటీసు తేదీ & బాకీ మొత్తం	ఈ తేదీ నాటికి మొత్తం బకాయి	స్వాధీనత తేదీ
1	1. శ్రీ కొండమీది లోకేష్‌బాబు, తండ్రి కె.లక్ష్మీనారాయణ (రుణగ్రహీత), 2. కె. లక్ష్మీనారాయణ (మరణించినారు) తండ్రి కె.కృష్ణమూర్తి (సహ-రుణగ్రహీత) 3. శ్రీమతి కె. లక్ష్మీ భర్త కొండమీది లోకేష్‌బాబు (సహ-రుణగ్రహీత) ఇద్దరూ నివసించునది: హెచ్.నం.9-100, కొత్తపేట, డోన్ గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా. లోన్ అకౌంట్ నం. : AP/KNL/NNDL/A000000031	11/10/2021 & 34,02,606/-	14/10/2024 రూ. 51,73,518/- (యాభై ఒక్క లక్షల డెబ్బై మూడు వేల ఐదువందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే)	24/10/2024
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : కర్నూలు జిల్లా, డోన్ రిజిస్ట్రేషన్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి, డోన్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నం: 243లో, కొత్తపేట, వార్డ్ నం:09లో గల 96 చదరపు గజాలు (864 చదరపు అడుగులు) విస్తీర్ణంతో కూడిన హౌస్ నం:9/100 మొత్తంగా. హద్దులు: ఉత్తరం: కొట్రికె వెంకట సెట్టి కాంపౌండ్ గోడ, దక్షిణం: రోడ్డు, తూర్పు: కొట్రికె వెంకట శెట్టి కాంపౌండ్ గోడ, పడమర: మాతం జానకమ్మ స్థలం.			
2	1. షేక్ బాబు, తండ్రి షేక్ రసూల్ (రుణగ్రహీత), 2. షేక్ షైన్, భర్త షేక్ బాబు (సహ-రుణగ్రహీత) ఇద్దరూ నివసించునది: హెచ్.నం.1-1ఎ, వెంకటనాయునిపల్లి (గ్రామం), డోన్ (మండలం), కర్నూలు జిల్లా. మరియు ప్లాట్ నం:13, మధ్య భాగం, సర్వే నం: 294/బి2బి, వెంకటనాయుని పల్లి (గ్రామం), డోన్ (మండలం), కర్నూలు జిల్లా వద్ద కూడా. లోన్ అకౌంట్ నం. : AP/KUR/KURL/A000000011	26/08/2022 & 17,93,708/-	19/09/2024 రూ.18,71,598/- (పద్దెనిమిది లక్షల డెబ్బై ఒక్కవేల ఐదువందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే)	24/10/2024
	హామీగా పెట్టిన ఆస్తి (స్థిర ఆస్తి) వివరాలు : కర్నూలు జిల్లా, డోన్ మున్సిపాలిటీ పరిధిలో డోన్ (మండలం), వెంకటనాయునిపల్లి వద్ద గల సర్వే నం: 294/బి2బి లో 71.77 చదరపు గజాలకు సమానమైన కొలత (కొలతలు: తూర్పు నుంచి పడమర: 17 అడుగులు, ఉత్తరం నుంచి దక్షిణం: 38 అడుగులు) ప్లాట్ నం: 13 యొక్క భాగం (మధ్య భాగం)లో నిర్మించిన ఇల్లు మొత్తంగా. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.12, దక్షిణం: రోడ్డు, తూర్పు: షేక్ హోటీ యొక్క ఇదే ప్లాట్ నం యొక్క మిగిలిన భాగం. పడమర: ఇదే ప్లాట్ నం. యొక్క మిగిలిన భాగం సొంత స్థలం.			

తేదీ : 27.10.2024
ప్రదేశము : కర్నూలు

సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 27, అక్టోబరు 2024

నిబంధనల మేరకే బాణసంచా స్టాల్స్‌కు అనుమతి

విశాలాంధ్ర-ఆదోని క్రైమ్ : దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా స్టాల్స్ ప్రభుత్వం నిబంధనలు తప్పక పాటించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ బాణసంచా దుకాణదారులను అధికారులను ఆదేశించారు. శనివారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి స్టాల్ దగ్గర 200 లీటర్ల సామర్థ్యమున్న డ్రమ్ముల్లో నీటిని ఏర్పాటు చేయించాలని, ఒక్కో దుకాణం దగ్గర ఇసుక నింపిన బకెట్లు ఉంచాలని, దుకాణానికి దుకాణానికి మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండే విధంగా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు . షాప్స్ కూడా మంటలను వ్యాప్తి చెందకుండా నిరోధించే మెటీరియల్ అయిన రేకుల షెడ్ తో నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని, చిన్న పిల్లలకు బాణసంచా విక్రయించకుండా చూసుకోవాలన్నారు. ఐఎస్ఐ స్టాండర్డ్ తో ఉన్న బాణాసంచా మాత్రమే అమ్మే విధంగా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టాల్స్ వద్ద అగ్నిమాపక వాహనాన్ని, అంబులెన్స్ వాహనాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివ రాముడు, డిప్యూటీ తసీల్దార్లు వీరేంద్ర గౌడ్, నిజ్జముద్దీన్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు సూర్య మోహన్ రావు, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

పోర్టబుల్ అల్ట్రాసౌండ్ మిషన్‌ల ప్రారంభం

విశాలాంధ్ర , కర్నూలు వైద్యశాల : అమెరికా లోని చికాగోలో నివసించే 1962,1963 బ్యాచ్‌కు చెందిన కర్నూలు మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థులు కృష్ణా రెడ్డి అరుణ దంపతులు తమ మాతృమూర్తి పెన్నబడి గంగులమ్మ జ్ఞాపకార్థం 30 లక్షల విలువైన వివిధ ఎక్విప్మెంట్స్ ను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కర్నూలుకు విరాళంగా ఇచ్చారు. శనివారం గైనిక్ మరియు ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాలకు విలువైన వైద్య పరికరాలు పోర్టబుల్ రెండు అల్ట్రాసౌండ్ మిషన్‌లను గైనిక్, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాలను ప్రారంభించినట్లు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్‌ను ప్రజలకు అందుబాటులోకి తెస్తా

మంత్రి టి.జి భరత్

విశాలాంధ్ర , కర్నూలు వైద్యశాల: కర్నూలులో రాష్ట్ర స్థాయి క్యాన్సర్ హాస్పిటల్ సేవలను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. కర్నూల్ మెడికల్ కాలేజీ ఆవరణలోని రాష్ట్ర స్థాయి క్యాన్సర్ హాస్పిటల్‌ను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. పలు విభాగాలు తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 2019 జనవరిలో సీఎం చంద్రబాబు నాయుడు స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. ఇప్పుడు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడు తున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి క్యాన్సర్ హాస్పిటల్లో అత్యున్న తమైన వైద్య సేవలు ప్రజలకు అందేలా అన్ని విధాలా చర్యలు తీసుకుంటామన్నారు. రోగులు వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉచితంగా వైద్యం అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

విద్యుత్ ఉద్యోగుల పాత్ర అభినందనీయం

విశాలాంధ్ర -బళ్ళారి చౌరస్తా : నగరంలోని బాబా బృందావన్ నగర్‌లో నిర్మించిన ఏపీ ఎస్ ఈ బీ ఇంజనీర్స్ అసోసియేషన్ టిజివి భవన్ ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ప్రారంభించారు. ఆ తర్వాత మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ సమాజంలో విద్యుత్ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. ప్రమాదకరమైన పరిస్థితుల్లో కూడా ప్రజల కోసం విద్యుత్ ఉద్యోగులు పనిచేస్తున్న తీరు అభినందనీయ మని వివరించారు. నగరంలో విద్యుత్ స్తంభాలు, తక్కువ ఎత్తులో తీగలు సమస్య ఎక్కువగా ఉందని ఆ సమస్యను పరిష్కరిస్తే తనకు అంతకు మించిన సంతోషం మరొకటి లేదని వెల్లడించారు. ఓర్వకల్లులో పారిశ్రామిక వాడను అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు సానుకూల వాతావరణం ఏర్పడిందని వెల్లడించారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని వెల్లడించారు. గతంలో ఉద్యోగులకు జీతాలు ఏ తేదీన వచ్చేది అర్థం కాని పరిస్థితి ఉండేదని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొదటి తారీకు ఉద్యోగుల జీతాలు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం ఏపీఎస్ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఉమాపతి తదితరులు మాట్లాడుతూ భవన నిర్మాణానికి రూ.60.00 లక్షలు టిజివి గ్రూపు తరుపున సహకారం అందించడం గొప్ప విషయమన్నారు. ఇంజనీరింగ్ అసోసియేషన్ భవనానికి సహకారం అందించిన రాజ్యసభ మాజీ సభ్యులు టిజి వెంకటేష్, మంత్రి టి.జి భరత్‌లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి టి.జి భరత్‌ను ఇంజనీరింగ్ అసోసియేషన్ బృందం శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్.ఈ ఉమాపతి, ఏపీ ట్రాన్స్కో ప్రాజెక్ట్స్ ఎస్.ఈ బాబు రాజేంద్ర, ఏపీ ట్రాన్స్కో ఓ అండ్ ఎం ఎస్.ఈ మధుసూదన్ రావు, జిల్లా సెక్రెటరీ జగదీశ్వర్ రెడ్డి, బ్రాంచ్ సెక్రటరీ గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో కనిపించని సిబ్బంది

విశాలాంధ్ర కొలిమిగుండ్ల : మండలంలోని అంకిరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. శనివారం మధ్యాహ్నం మూడు గంటలకే వైద్యులు,సిబ్బంది అందుబాటులో లేరు. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విధులు నిర్వహించాల్సిన ఇద్దరు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంకిరెడ్డిపల్లిలోని నూతన పిహెచ్సికి సొంత భవనం లేకపోవడంతో అద్దె భవనంలో ప్రభుత్వం ఏర్పాటు చేయగా ఇందులో ఇద్దరు వైద్యులు, ఇద్దరు సూపర్వైజర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఎవరు అందుబాటులో లేకపోవడంతో ఆశ వర్కర్లు మాత్రమే విధుల్లో ఉండడం గమనార్హం.

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్‌లో బంగారు పతకం

విశాలాంధ్ర -చాగలమర్రి : చాగలమర్రి పట్టణానికి చెందిన విద్యార్థి అజిత్‌రెడిత్ద జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎం పికైనట్లు తండ్రి ఓబు ల్‌రెడ్డి తెలిపారు. చాగలమర్రి సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశా లలో 6వ తరగతి చదువుతున్న అజిత్రెడ్డి ఈనెల 23 నుంచి 25 వరకు నంద్యాలలో జరిగిన స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరచి బంగారు పతకం కైవసం చేసుకున్నారు. అండర్-14 వ్యక్తిగత విభాగంలో ఛాంపి యన్షిప్ విభాగంలో రెండు విభాగాల్లో బంగారు పతకాలను అందుకుని జాతీయ స్థాయికి ఎంపి కయ్యాడు. నవంబరులో జమ్మూ కాశ్మీర్లో జరగ బోయే 68వ జాతీయ స్కూలేమ్స్ విద్యార్థి ఆడనున్నాడు. విద్యార్థిని ఉపాధ్యాయ బృందం అభినందించారు

బాలుడి అప్పగింత

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్.. కడప కేంద్రం కారాగారంలో జీవిత ఖైదు అనుభవిస్తున్న బోయ రమేష్. కర్నూల్‌లో నివాసముం టున్న అతని తమ్ముడు బోయ మధు రమేష్ మైనర్ కుమారుణ్ణి పనిలో పెట్టాడని దీంతో అతడి చదువుకు ఆటంకం కలుగుతోందని, కడపలోని ఏదో ఒక పాఠశాలలో చేర్పించాలని అభ్యర్థించాడు. దీంతో కర్నూలు న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన జిల్లా న్యాయమూర్తి జి. కబర్ధి మార్గదర్శనంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి , జిల్లా పథకం సంచాలకులు జిల్లా శిశు సంక్షేమ అధికారిని పిలిపించి సదరు విద్యార్థిని పాఠశాలలో చేర్పించి విద్యా వసతి గృహంలో వసతి కల్పించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. తదనంతరం ఆ మైనర్ బాలున్ని కడప పిల్లల సంక్షేమ కమిటీ వారికి అప్పజెప్పారు.

డీఈవోను కలిసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు .. కర్నూలు జిల్లా నూతన డీఈఓ గా బాధ్యతలు చేపట్టిన సామెల్ పాల్‌ను ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రంగస్వామి శని వారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంగ స్వామి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచి రానున్న రోజుల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మెడికల్ కోడింగ్‌పైన అవగాహన సదస్సు

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ .. కర్నూల్ ఏ క్యాంప్‌నందు గల ఎంబిపీఈఆర్ ఫార్మసీ కళాశాలలో శనివారం విద్యార్థులకు మెడికల్ కోడింగ్ ప్రాధాన్యత ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన కల్పించారు. మెడికల్ కోడింగ్‌లో ఫార్మసీ విద్యార్థులకు చాలా ఉద్యోగ అవకాశాలున్నాయని కళాశాల డైరెక్టర్ ఆదిమూలపు సతీష్ తెలియజేశారు.

ప్రశాంతంగా సామాజిక తనిఖీ ప్రజా వేదిక

విశాలాంధ్ర. నందికొట్కూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం ప్రశాంతంగా జరిగింది. వారం రోజులుగా మండలంలో విచారణ జరిపిన సామాజిక తనిఖీ బృందం ఉపాధి హామీ పథకం ఏపీడీ అన్వర్ బేగం అధ్యక్షతన జరిగిన ప్రజా వేదిక సమావేశంలో ఆడిట్ బృందం గ్రామాల్లో తాము చేపట్టిన నివేదికలను వెల్లడించారు. కూలీల మస్టర్ల దిద్దుబాట్లలో తప్పిదాలు నివేదించారు. వేసిన మొక్కలు సంఖ్యకు క్షేత్రస్థాయిలో ఉన్న మొక్కలకు తేడాలను ప్రజా వేదికలో వెల్లడించారు.

ప్రతి ఒక్కరూ పార్టీ సభ్యత్వం తీసుకోండి

ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

విశాలాంధ్ర. సి.బెళగల్ : ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త పార్టీ సభ్యత్వం తీసు కోవాలని కోడుమూరు నియోజకవర్గ శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి అన్నారు. శనివారం సి.బెళగల్ మండలంలోని గుండ్రేవుల గ్రామంలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, కోడుమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకుడు రామలింగారెడ్డి హాజరై మాట్లాడారు. పార్టీ సభ్యత్వం తీసు కోవడంతో కుటుంబంలో ఉన్న సభ్యులందరికీ ఎంతగానో ఉపయో గపడుతుందని పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి జిల్లాలోనే మొదటి స్థానంలో కోడుమూరు నియోజకవర్గం ఉండేటట్లు చూడాలని పిలుపునిచ్చారు. అనంతరం అక్కడే ఎమ్మెల్యే దస్తగిరి వ పరిశీలకుడు రామలింగారెడ్డి పార్టీ సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండ్రేవుల తెలుగుదేశం పార్టీ నాయకులు గోపాల్ రెడ్డి, సయ్యద్ బాషా, గంగన్న, కొండాపురం శంకర్ మాణిక్య రెడ్డి, పోలకల్ చిన్న తిమ్మప్ప, మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్, ధనుంజయపాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త టీడీపీ సభ్యత్వం చేసుకోవాలి

విశాలాంధ్ర, మంత్రా లయం : ప్రతి కార్యకర్త టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకుని ఇన్సూరెన్స్ లబ్ధి పొందా లని తెదేపా రాష్ట్ర కార్య దర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో తెదేపా రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి, చిలకలడోన గ్రామంలో మంత్రా లయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వంద రూపాయల సభ్యత్వానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ పొందవచ్చని కుటుం బానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఆయాచోట్ల మండల కన్వీనర్ పన్నాగా వెంకటేశప్ప స్వామి, క్లష్టర్ ఇన్‌చార్జి యల్లారెడ్డి, బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు మాధవరం అమర్నాథ్‌రెడ్డి, యువ నాయకుడు మాధవరం క్రిష్ణా మోహన్ రెడ్డి, చిలకలడోన సర్పంచ్ హనుమంతు, రామకృష్ణ, తిక్కయ్య, మండలం అధ్యక్షుడు,రాష్ట ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డి.రామాంజనేయులు, తడకన పల్లె సర్పంచ్ సహారా పాల్గొన్నారు.

కార్యకర్తలే టిడిపికి అండ

విశాలాంధ్ర-పెద్దకడబూరు : కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అండ అని టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. శనివారం పెద్దకడబూరులోని ఆయన స్వగృహంలో టిడిపి సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే టిడిపికి మహాబలం అన్నారు. సభ్య త్వంతో కుటుంబ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందే కార్యకర్తలకు 5 లక్షలు వరకు బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు.

నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండాలి

విశాలాంధ్ర (కౌతాళం రూరల్) : తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి నాయకుడు కార్యకర్త పాల్గొని మంత్రాలయ నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఉల్లిగయ్య పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం శనివారం ఉదయం గోతులదొడ్డి,ఎరిగేరి, కామవరం గ్రామాలలో నిర్వహించారు. ఉల్లిగయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఇతర ఇతర కారణాల ద్వారా కార్యకర్త మరణిస్తే 5 లక్షలు అందుతుందని తెలిపారు

సభ్యత్వంతోనే కార్యకర్తలకు సంక్షేమం

విశాలాంధ్ర, ఆస్పరి : తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతోనే కార్యకర్త లకు రక్షణ, సంక్షేమం ఉంటుందని టిడిపి మాజీ కన్వీనర్ తిమ్మన్న, యువ నాయకులు సతీష్ కుమార్‌లు అన్నారు. శనివారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద రుసుముతో జీవిత బీమా పార్టీ కార్యకర్తలకు ఒక్క ధీమా కల్పిస్తుందని అన్నారు.

సభ్యత్వ నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-ఆలూరు .. ఆలూరు పార్టీ కార్యాలయంలో టిడిపి పార్టీ సభ్యత్వ ప్రతి ఒక్కరూ టీడీపీ సభ్యత్వం చేసుకోవాలని కుటుంబంలో ఎవరికైనా ప్రమాదం జరిగితే ఎంతో భరోసాగా ఉంటుందని. టిడిపి నియోజవర్గ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ ఆన్లైన్లో కూడా సభ్యత్వాన్ని తీసుకోవచ్చు అని ప్రతి ఒక్కరూ 100 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే 5 లక్షల వరకు ప్రమాద భీమా పొందవచ్చు అని, దేశంలో ఏ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హలహర్వి మండల కన్వీనర్ సుధాకర్, దేవనకొండ మండల కన్వీనర్ విజయ్, ఆస్పరి మండల కన్వీనర్ పరమ రెడ్డి, నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, ఎంపీటీసీ రజిని పాల్గొన్నారు.

రూ. 20లక్షలతో డ్రైనేజీ, భూమి పూజ

విశాలాంధ్ర -గోనెగండ్ల: స్థానిక బీసీ కాలనీలో రూ.20లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులకు టీడీపీ జిల్లా మైనారిటీ అధికార ప్రతినిధి బేతాళ బడేసా, మండల కన్వీనర్ నజీర్ సాహెబ్‌లు శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గోనెగండ్ల బీసీ కాలనీలో ఉపాధి హామీ పథకం నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.

రీ సర్వే గ్రామ సభలో 591 అర్జీలు

విశాలాంధ్ర-వెలుగోడు : మండలంలోని గ్రామాల్లో రీ సర్వే వల్ల వచ్చే సమస్యల పైన గ్రామాల్లో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో 591 అర్జీలు రావడం జరిగింది. రీ సర్వే వల్ల విస్తీర్ణం తగ్గుదల, పేర్లు తప్పు పడడం, ఫోటోలు వేరే వారివి రావడం, ఉమ్మడి వ్యవసాయ భూమి నందు వేరే రైతుల పేర్లు రావడం ఇలాంటి సమస్యలపై అర్జీలు రావడం జరిగిందని తహసిల్దార్ శ్రీనివాసులు గౌడ్ అన్నారు. బోయరేవుల్లో 142, మోత్కూరులో 18, అబ్దుల్లాపురంలో 141, గుంతకం దాల 183 అర్జీలు రావడం జరిగిందని అన్నారు. ఈ అర్జీలను త్వరగా పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మార్వో అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి చంద్రశేఖర్ , ఆర్ ఐ వెంకట్రాంరెడ్డి, అన్ని గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

పెచ్చులూడిన విద్యుత్ కార్యాలయ భవనం

భయాందోళనలో విద్యుత్ సిబ్బంది

విశాలాంధ్ర-చాగలమర్రి .. చాగలమర్రిలోని ప్రధాన విద్యుత్ కార్యాలయం శిథిలా వస్థకు చేరుకుంది. విద్యుత్ కేంద్రం ఏర్పాటు నుంచి భవనం మరమ్మతులు చేపట్టక పోవడంతో వర్షాలకు తడిచి పైకప్పు స్లాబ్ దెబ్బతిని కడ్డీలు బయట పడ్డాయి. పెచ్చులు ఊడి పడుతుం డటంతో విద్యుత్ అధికారులు, సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. పెచ్చులూడిన పైకప్పు కింద కూర్చొని విదులు నిర్వహిస్తున్నారు. అధిక వర్షాలకు భవనాలు ఎప్పుడు కూలుతాయోనన్నారు. విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసిన నాటి నుంచి మరమ్మతులు చేపట్టకపోవడంతో అధిక వర్షాలు పడితే కూలిపోయే విధంగా ఉందని ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధి కారులు స్పందించి భవనం మరమ్మతులు చేపట్టాలని విద్యుత్ సిబ్బంది, రైతులు కోరుతున్నారు..

20 లీటర్ల నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర, మిడుతూరు-: కర్నూలు జిల్లా డిప్యూటీ కమీషనర్ శ్రీదేవి, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్ రవికుమార్ ఆదేశాల మేరకు మిడుతూరు మండల పరిధిలోని దేవనూరు గ్రామం వద్ద నందికొట్కూరు అబ్కారీ శాఖ పోలీసుల ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు దాడులు జరిపారు . 20 లీటర్ల నాటుసారాను అక్రమంగా విక్రయిస్తున్న దారం లక్ష్మమ్మ (40) అనే మహిళా నుండి సారాయి స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి, కేసు నమోదు చేశారు.

యాదవులకు సముచిత స్థానం కల్పించాలి

విశాలాంధ్ర-ఆలూరు ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో యాదవులకు సముచిత స్థానం కల్పించాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసయాదవ్ ను ఆలూరు టీడీపీ నాయకులు మాజీ ఎంపిపి కృష్ణ యాదవ్, ఆలూరు మండల కన్వీనర్ అశోక్ యాదవ్, ఆస్పరి తెలుగుయువత అధ్యక్షులు రాఘవేంద్ర యాదవ్, ఉపేంద్ర, చంద్ర లు కోరారు. శనివారం రాష్ట్ర రాజధాని అమరావతిలో టీడీపీ కార్యాలయంలో వారు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస యాదవ్ చేతుల మీదుగా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని సభ్యత్వం నమోదుపై దృష్టి సారిస్తామని అన్నారు. మండలలో బిసి కమ్యూనిటీ హాల్ లు నిర్మించాలని కోరారు.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విద్యుత్ శాఖ సూపరిండెంట్ పూజలు

విశాలాంధ్ర-పాణ్యం : ఎస్ కొత్తూరులో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి నంద్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ సి సుధాకర్ కుమార్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు నారాయణస్వామి, కిట్టయ్య స్వామి,సురేష్ స్వామి ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు.శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి,నాగలింగేశ్వర స్వామి వారికి విద్యుత్ శాఖ సూపరిండెంట్ అర్చనలు అభిషేకం విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వారిని శాలువాతో,పూలమాలతో అర్చకులు సత్కరించారు.

ముగిసిన సాంకేతిక ఉత్సవం..

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్.. కర్నూల్‌లోని జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల జిపిఆర్ ఈసీలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సాంకేతిక ఉత్సవం జే ఐ జి ఎస్ ఏ ఎస్ ఏ - ఐఎస్‌టిఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవార్డుల కార్యక్రమంతో వైభవంగా ముగిసింది. కళాశాల చైర్మన్ పి.సుబ్బారెడ్డి పర్యవేక్షణలో ప్రిన్సిపాల్ డా.బి.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ అవార్డు ప్రదాన కార్యక్రమంలో ప్రముఖులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూఏ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శన్‌రావు, గౌరవ అతిథిగా ప్రొఫెసర్ రంగ జనార్దన పాల్గొన్నారు. ఐఎస్‌టి సెక్రటరీ డాక్టర్ బి. ఈశ్వర రెడ్డి మరియు ఈ సి సభ్యుడు డాక్టర్ రవీంద్రబాబు -ఐ ఎస్ టి ఈ న్యూఢిల్లీ విభాగానికి ప్రాతినిధ్యం వహించారు. తిరుపతిలోని ఎస్వీయూ నుంచి రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం. ఎం. నాయుడుకు జీపీఆర్ఈసీ స్పాన్సర్ చేసిన లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జి.పుల్లారెడ్డి విద్యార్థినులు కె.సాయిసుధ ఉదయ్ కిరణ్‌లకు కూడా వారి ప్రతిభను అభినందిస్తూ ఉత్తమ విద్యార్థిని ఉత్తమ విద్యార్థి అవార్డులు అందించ బడ్డాయి. ఈ సందర్భంగా కళాశాల వారు నిర్వహించిన టెక్నికల్ టాక్‌లో టి. సి.యస్ అకడమిక్ రిలేషన్స్ మేనేజర్ శ్రీనివాస్ రామానుజన్ ప్రస్తుత పరిశ్రమ పోకడలు ఉత్తమ విద్యార్థినిమరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అవసరాలకు అనుగుణంగా సాంకేతిక విద్య యొక్క ప్రాముఖ్యతపై మాట్లాడారు. విద్యార్థి అధ్యాపకుల విజయాలను జరుపుకుంటూ సాంకేతిక విద్యలో ఐ ఎస్‌టిఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి స్ఫూర్తి మరియు నిబద్ధతతో కార్యక్రమం ముగిసింది.

కర్నూలులో మౌర్య హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: జిల్లా కేంద్రంలోని దేవ నగర్ రోడ్డులో మౌర్య హాస్పిటల్ ను శనివారం రాష్ట్ర మంత్రులు టిజీ భరత్, ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మౌర్య హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ఎం రాజేష్ కుమార్, డాక్టర్ కంచర్ల హరిప్రసాద్, డాక్టర్ వసీం హసన్ రాజా షేక్, డాక్టర్ ఎం. రఘు ప్రవీణ్ లు మాట్లాడుతూ రోగులకు తక్కువ ఖర్చుతో ఖచ్చితత్వం కలిగిన రోగనిర్ధారణ పరీక్షలు మరియు రికవరీ సమయం తగ్గించడం కోసం సరికొత్త సాంకేతికతను ఉపయోగించి అత్యంత అధునాతన చికిత్సా ఎంపికలతో రోగులకు సేవలందించడానికి మేము నిరంతరం ప్రయత్నిస్తామని తెలిపారు. ఊబకాయం, మోకాళ్ల నొప్పులు, కంటి సమస్యలు, మానసిక రుగ్మత వంటి జబ్బులతో పాటు గర్భిణీ మహిళల కోసం 24 గంటల అత్యవసర వైద్య సేవలు వైద్య నిపుణుల పర్యవేక్షణలో అందుబాటులో ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కొత్తకోటలో రెవెన్యూ గ్రామసభ

విశాలాంధ్ర, సి.బెళగల్ : గతంలో జరిపిన రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ కలెక్టర్ ప్రసన్న కుమారి అన్నారు. శనివారం మండలంలోని కొత్తకోట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభకు డిప్యూటీ కలెక్టర్ ప్రసన్నకుమారి హాజరై మాట్లాడుతూ గ్రామంలో భూముల సమస్యలకు సంబంధించి 137 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. అర్జీలను పరిశీలించి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని తహసిల్దార్‌కు సూచించారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలపై ప్రణాళిక

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, యెం. వెంకట హరినాథ్, చైర్మన్, ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్, డి.సి.యల్. వెంకటేశ్వర్లు, ఏ.సి.ఎల్ సాంబ శివ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ఎస్.జూబెద బేగమ్ ఎన్జీవోస్ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, మల్కాపురం అమరావతి వారి ఉత్తరువుల మేరకు బాలకార్మిక నిర్మూలనకు అక్టోబర్ 21 నుంచి నవంబర్ 20 వరకు నెల రోజుల పాటు పునరావాసం, బాల కార్మికులు పని చేసే చోటినుండి వారికి విముక్తి కలిగించాలనే వుద్దేశంతో రాబోయే నెల రోజులలో నిర్వహించవలసిన కార్యక్రమాలపై చర్చించారు.

ఉల్లిగడ్డలను సోమవారం నుండి రాత్రి 12 గంటల నుండి ఉదయం 8లోపు తేవాలి

విశాలాంధ్ర జిల్లా పరిషత్ కర్నూల్ రైతు సోదరులు తమ ఉల్లిగడ్డల పంట ఉత్పత్తులు 28వ తేదీ సోమవారం నుండి మార్కెట్ యార్డుకు రాత్రి 12 గంటల నుండి ఉదయం 8 గంటల లోపు మాత్రమే తమ పంట ఉత్పత్తులను తేవాలని మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్ విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం ఆన్లైన్ టెండర్ విధానంలో సాంకేతిక సమస్యల కారణంగా అప్ లైన్ పద్ధతిలో టెండర్ డిక్లరేషన్ జరుగుతున్నదని కారణంగా కాటాలు లోడింగ్ ఆలస్యముతో ట్రాఫిక్ సమస్య వస్తుందని కావున సోమవారం నుండి రైతులు రాత్రి 12 గంటలకు తీసుకొని ఉదయం 8 గంటలకు మాత్రమే తమ పంట ఉత్పత్తులు తేవాలని కోరారు.

గోనెగండ్లలో సైకోల వీరంగం

మూగ జీవాలపై కత్తితో దాడి

విశాలాంధ్ర-గోనెగండ్ల:- గోనెగండ్లలో సైకోలు వీరంగం సృష్టించారు. రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆవులు, ఎద్దులపై కర్కశత్వం ప్రదర్శించారు.కత్తులతో వాటి శరీరంపై పొడిగించారు. కత్తిపోట్లకు తీవ్ర రక్తస్రావం అవుతుండటంతో పెద్ద ఎత్తున మూగజీవాలు ఆర్తనాదాలు, పెట్టాయి. గమనించిన పశువుల యజమానులు, రైతులు,గోనెగండ్ల పశువైద్య శాలలో చికిత్స అందిస్తున్నారు. పది పశువులపై దాడి చేయడంతో రైతులు గోనెగండ్ల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఉత్సాహంగా ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్

విశాలాంధ్ర -నంద్యాల : నంద్యాల ఎన్ డిఆర్ వరల్డ్ స్కూల్‌లో చిన్నారులు విచిత్ర వివిధ వేషధారణ (ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్) నిర్వహించారు. చిన్నారులు వివిధ రకములైన క్యారెక్టర్స్ వేసుకొని చూడముచ్చటగా ఎంతో అందముగా వారి పాత్రలను అభినయించారు. చైర్మన్ కొండారెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ఎస్ విజయ్‌శేఖర్, ఇతరు ఉపాధ్యాయులు పాల్గొని విజయ వంతం చేసినందుకు చైర్మన్ కొండారెడ్డి అందరినీ అభినందించారు.

చెడు వ్యసనాలకు బానిసవ్వొద్దు

విశాలాంధ్ర-ఆలూరు .. మత్తు పదార్థాలతో తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్సై వెంకట్ నరసింహులు అన్నారు. శనివారం ఆలూరు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిమాణాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు మీరు దూరంగా ఉండాలని చెప్పారు. మత్తు పదార్థాలు అక్రమ రవాణా జోలికెళ్తే మీపై చట్టపరమైన ఎలాంటి చర్యలు తీసుకుంటామని వివరించారు, అదేవిధంగా అమ్మాయిలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.